
కథ

# ట్రాఫిక్

పెయ్యేటి శ్రీదేవి



రాత్రి తొమ్మిది గంటలయింది. అన్నయ్య ఇంకా రాలేదని ఎదురు చూస్తోంది శ్రావ్య. ఇంకో అరగంటకి తలుపు చప్పుడయితే ఆత్రంగా వెళ్లి తలుపు తీసింది. 'అన్నయ్యా! ఇంటర్వ్యూ బాగా చేసావా? పొద్దున్న తొమ్మిందింటికి వెళ్లి, ఇంత రాత్రి దాకా ఎక్కడున్నావు? రోడ్డు దాటితే ఎదురుగానే కదా ఆఫీసు? ఎందుకు, ఏదో పోగొట్టుకున్నట్లు విచారంగా ఉన్నావు? ఇంటర్వ్యూ బాగా చెయ్యలేదా? రోడ్డు దాటితే ఎదరే ఇంటర్వ్యూ ఆఫీసని, దూరంగా వచ్చిన ఇంటర్వ్యూ వదిలేసి, దగ్గర ఆఫీసుకి వెళ్లావుగా? ఏమిటన్నయ్యా మాట్లాడవు? కంట్లో ఆ కన్నీళ్లేమిటి? పోన్లే అన్నయ్యా, బాధ పడకు. మరో జాబ్ కోసం చూద్దాంలే. భోంచేద్దూగాని రా. అమ్మా, నాన్న లేని వాళ్లం. వర్షంలో ఆఫీసు నుంచి వస్తూ, అమ్మ మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయింది. నాన్న కూడా ఆ షాక్‌కి తట్టుకోలేక చనిపోయారు. మనం చిన్న పిల్లలమై పోయాం. ఎలాగో పిన్నీ, బాబాయి చేరదీస్తే, వాళ్ల సూటి పోటీ మాటలు పడుతూ, చదువు పూర్తి చేసాం. నాకు నువ్వు, నీకు నేను. నీ బాధేమిటో నాకు చెప్పకపోతే ఎల్లా తెలుస్తుందీ? ఈ జాబ్ కాకపోతే మరో జాబ్ రాకపోదులే.'



'కానీ, మరో సుజిత రాదు కదామ్మా' అంటూ భోరున ఏడిచాడు ప్రసాదు.

'ఏమిటన్నయ్యా నువ్వనేది? సుజిత ఎవరు? ఏమైందామెకి? ఎవరావిడ?' అడిగింది శ్రావ్య.

'సుజిత అంటే పెద్దావిడ కాదు. ఆరేళ్ల పసిమొగ్గ. పువ్వై విరియక ముందే, మొగ్గగానే రాలిపోయిందమ్మా. ఆ చిన్నారిని నేను కాపాడలేకపోయానమ్మా.'

'అయ్యో, మరందుకే ఇంటర్వ్యూకి కూడా వెళ్లలేక పోయావా?'

'ఈ సంఘటన సాయంత్రం నాలుగింటికి జరిగింది. అంతకు ముందర ఇంటర్వ్యూకి వెళ్లాను. కానీ అప్పటికే ఆఫీసు మూసేశారు.'

'నాకంతా గజిబిజిగా ఉంది. అసలేం జరిగిందన్నయ్యా? వివరంగా చెప్పు'

***

రోడ్లన్నీ ఆటోలు, రిక్షాలు, స్కూటర్లు, సెవెన్ సీటర్లు, బస్సులు, లారీలు, కార్లు. ఇలా జనాభా కన్నా ఎక్కువ సంఖ్యలో వాహనాలెక్కువయిపోయి, ఇవన్నీ గుమిగూడి రోడ్డు మీద అస్తవ్యస్తంగా, చిందరవందరగా, చెల్లాచెదురుగా, సర్దుకోని ఇల్లులా, చీమ కూడా దూరే సందు లేకుండా ఉండే, రోడ్డు మీద నడిచి వెళ్లే వాళ్లకి ఏ దారీ లేక భయం భయంగా, ప్రాణాలరచేతులలో పెట్టుకుని, ఈ క్షణం రోడ్డు దాటితే చాలనుకుని, హమ్మయ్య, ఈరోజుకి ధైర్యంగా, ఏ ఆపదా లేకుండా ట్రాఫిక్ గండం నుంచి ఇంటికి చేరుకోగలిగాం అన్న సంతృప్తి ఆ కాసేపే ఉన్నా, మళ్లీ ఏ రోజు ఎల్లా ఉంటుందో చెప్పలేని పరిస్థితి! నడిచే వారికి రోడ్డు దాటడం దిన దిన గండమే! దేవుడు ఆయుష్షు వందేళ్లూ ఇచ్చినా, అందులో సగం ఆయుష్షుతో బతకడానిక్కూడా వీలు లేకుండా చేస్తున్నారు మన ట్రాఫిక్ నియంత్రణాధికార్లు! వాహన చోదకులు!

***

స్కూలు విడిచిపెట్టారు. ఆటోలోంచి ముద్దులొలికే ఒక చిన్నారి పాప వీపున పుస్తకాల బ్యాగు, ఒక చేతిలో క్యారేజితో దిగింది.

'పాపా! నీ పేరేమిటి?'

'మరేమో, నా పేరు సుజిత.'

'ఏం చదువుతున్నావు?'

'ఎల్‌కెజి. పెద్దయ్యాక అందరికీ మంచిగా వైద్యం చేస్తూ మంచి డాక్టరు నవుతాను.'

'అరే, నేనడక్కుండానే చెప్పేసావే?'

'తరువాతందరూ అడిగే ప్రశ్నేగా ఇది. పెద్దయ్యాక నువ్వేం చేస్తావని? అందుకే ముందరే మీరడక్కుండానే చెప్పేసా అంకుల్. అదే మా ఇల్లు. కొంచెం రోడ్డు దాటించరా?'

'నేనూ అందుకే గంట నుంచీ ఇక్కడ నుంచున్నాను రోడ్డు దాటదామని, ఉండమ్మా, ఆ కారు, బస్సు, లారీ ఆటోలు అవన్నీ వెళ్లిపోనీ, జాగ్రత్త. నా చేయి గట్టిగా పట్టుకో.'

'ఆc...రండంకుల్. అన్నీ వెళ్లిపోయాయి.'

'లేదమ్మా, మళ్లీవస్తున్నాయి. అదిగో, ఆ రెండు కార్లూ, బస్సు వెళ్లిపోనీ.'

'ఆc...రండంకుల్. అన్నీ వెళ్లిపోయాయి. ఈ రోజు నా బర్త్‌డే. ఇప్పుడే ఫంక్షనుంది. మీరు కూడా వద్దురుగానీ, ఊc....గమ్మున రండి. భయపడకండి.'

'ఉండమ్మా, ఆ లారీ, సెవెన్ సీటరు వెళ్లిపోనీ.'

'ఆc...రండంకుల్. నేను జాగర్తగా తీసుకెడతాను. నా చెయ్యి గట్టిగా పట్టుకోండి. ఊc...పట్టుకోండి. అయ్యో, చెయ్యి వదిలేసారా?'

'పాపా, ఆగు! పా....పా..!పా......పా.....!'

ఆ చిట్టిపాప రోడ్డు దాటి వెళ్లలేక ఈ లోకం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయింది. భయంకరంగా లారీ కిందపడి!

ఈ లోగా పాప తండ్రి వచ్చాడు పాపని తీసుకెళ్లడానికి. ట్రాఫిక్ వల్ల


## FORM IV

UNDER PRESS AND REGISTRATION OF BOOKS ACT, 1867
STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS
ABOUT WEEKLY - NAVYA

1. Place of Publication : Hyderabad
2. Periodicity of its Publication : WEEKLY
3. Printer's name : VEMURI RADHA KRISHNA
   1(a) Whether a citizen of India : YES
   (b) If a foreigner, the country of origin] : -
   Address : Plot No.204, Road No. 76, III Phase, Jubli Hills, Hyderabad - 500033 Andhra Pradesh
4. Publisher's Name : VEMURI RADHA KRISHNA
   1(a) Whether a citizen of India : YES
   (b) If a foreigner, the country of origin] : -
   Address : Plot No.204, Road No. 76, III Phase, Jubli Hills, Hyderabad - 500033 Andhra Pradesh
5. Editor's Name : A.N. JAGANNADHA SARMA
   Nationality : INDIAN
   1(a) Whether a citizen of India : YES
   (b) If a foreigner, the country of origin] : -
   Address : Plot No.183, Flat No.502, Kakaitya Residency, Moti Nagar, Hyderabad - 500018
6. Name and addresses of inividuals Who own the newspaper and partners Shareholders holding more than one percent of the total capital :
   (a) Aamoda Publication Pvt.Ltd, Plot No.76, Road No.70, Ashwini Enclave, Huda Heights, Jubliee Hills, Hyderabad - 500033
   (b) V.Radha Krishna, Plot No. 204. Road No.76, III Phase, Jublee Hills, Hyder.bad - 500033
   (c) K.Kanaka Durga, Plot No. 204. Road No.76, III Phase, Jublee Hills, Hyderabad - 500033
   (d) M. Prabhakara Rao, H.No.8-2-293/82/A, Plot No.543, Road No.26, Jubilee Hills, Hyderabad - 500033.
   (e) D. Jai Ramesh, Plot No. 173, Road No. 13, Jubilee Hills, Hyderabad - 500033.

I VEMURI RADHAKRISHNA, here by declare that the particulars given above are true To the best of my knowledge and belief.

Sd/
VEMURI RADHAKRISHNA
Publisher

Date: 28.02.09

రావడం లేటయిందట. కొంచెం ముందర వచ్చి వుంటే ఆ పాప బతికేది. కనీసం నా చెయ్యి వదల కుండా పట్టుకున్నా ఆ పాప బతికేది. ఈరోజు తన బర్త్‌డే ఫంక్షనట. ఫంక్షనుకి నన్ను కూడా పిలిచింది. త్వరగా ఇంటికి వెళ్లిపోవాలని, నా చెయ్యి వదిలేసింది. నేనే ఆ పాప చెయ్యి గట్టిగా పట్టుకొని ఉండాల్సింది. నాదే తప్పేమో! ఆ పాపని కాపాడ లేకపోయాను. రోడ్డు దాటించలేని అసమర్థుడినయ్యాను. నా కళ్ల ముందే ఆ చిట్టితల్లి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇంటి నుంచి బయలుదేరాక, ట్రాఫిక్ వలయంలో చిక్కుకుని, రోడ్డు దాటి వెళ్లే పరిస్థితి లేక, అనేక వాహనాల వలయంలో చిక్కుకొని, ఇంటర్వ్యూకి కూడా టైముకి చేరుకోలేకపోయాను. దూరంగా ఉన్న ఆఫీసు వదిలి, దగ్గిరే కదా అని ఈ ఇంటర్వ్యూకి వెడదామంటే, ఏదీ లేకుండా పోయింది. నా వల్ల ఆ పాప ప్రాణాలూ దక్కలేదు. నేనెందుకు పనికిరాని వాడినయ్యానమ్మా. నాదే తప్పు.'

అన్నయ్య చెప్పిందంతా విని, బాధ పడి, శ్రావ్య అంది. 'తప్పు నీది కాదన్నయ్యా, బాధ్యత లేకుండా ప్రవర్తించే ప్రభుత్వాలది. ట్రాఫిక్ రూల్సుని ఏమాత్రం పాటించకుండా , నిర్లక్ష్యంగా, పొగరమోత్తనంగా, వేగంగానూ, అడ్డదిడ్డంగాను వాహనాలునడిపే వారిని ఏమని తిట్టాలో తెలీట్లేదు. ఎవరికి వాళ్లు త్వరగా వెళ్లిపోవాలి అన్న ధ్యాసే గానీ, మనుషుల ప్రాణాలంటే లెక్కలేకుండా పోయింది.'

ఇంకా తన అన్నని ఎలా ఓదార్చాలో అర్థం కాక, శ్రావ్య అతడి మనస్సు మళ్లించడానికి టీవి ఆన్ చేసింది. ఆ టీవిలో కూడా ఆ యాక్సిడెంట్ గురించే వార్తలలో చెబుతూ, రక్తసిక్తమై పడిఉన్న సుజిత మృతదేహాన్ని చూపిస్తున్నారు. తల్లి స్పృహ తప్పి పడిపోయి ఉంది. తండ్రి భోరున ఏడుస్తున్నాడు. ట్రాఫిక్‌లో ఇరుక్కుని త్వరగా వెళ్లలేక పోయినందు వల్ల ఉన్న ఒక్కగానొక్క కూతుర్ని పోగొట్టుకున్నానని గుండెలు బాదుకుంటున్నాడు.

ఆ టీవీ విలేకరి, జనంలో ఉన్న తన అన్న దగ్గరకి వెళ్లి, మైకు అతడి ముందు పెట్టి, 'మీరు ఈ యాక్సిడెంటు కళ్లారా చూసారుగా. మా ప్రేక్షకులకి వివరాలందివ్వగలరా?' అని అడుగుతున్నాడు. తన అన్న ఏడుస్తూ, ఆవేశంగా అంటున్న మాటలు ఆసక్తిగా వినసాగింది శ్రావ్య.

''ఏం వివరాలు చెప్పమంటారు? ఇలా ఎంతో మంది ఇంకా పూర్తిగా విరిసీ విరియని పాలుకారే అందాల లేత పసిడిబొమ్మలు మొగ్గలు గానే రాలిపోతుంటే, ఎంతో మంది యాక్సిడెంట్లలో మరణిస్తుంటే, కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయిపోయి, వరద వచ్చిన నదుల్లా మారిపోగా, ఆ రోడ్ల మీద ఎంత జాగ్రత్తగా వెడుతున్నా, ఏ మ్యాన్‌హోల్స్‌లోనో, లేక గోతుల్లోనో పడి, ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతుంటే, ప్రభుత్వాలకి గానీ, అవినీతి డబ్బు సంపాదనకి అలవాటు పడిపోయి, చలాన్లు రాయడంలోనే నిమగ్నమై ఉండే రక్షకభటులకి గానీ పట్టదా? అడ్డంగా....అడ్డదిడ్డంగా...వాహనాలు యమదూతల్లా, చీమ దూరే సందు కూడా లేని విధంగా, కొద్దిపాటి వర్షానికే గోతులు పడిపోయిన రోడ్ల మీద పరుగులు తీస్తూ, మనుషుల ప్రాణాలతో చెలగాటాలాడుతుంటే ఎవరికీ పట్టదా?

అవును మరి, రాజకీయ నాయకులకి వేరే రాజమార్గాలుంటాయి కాబట్టి, సామాన్య ప్రజలు అనుభవించే ఇబ్బందులు పట్టించుకునే బాధ్యత, తీరిక, శ్రద్ధ వారికుండదు. వారు రోడ్లు పైకి రాగానే, అన్ని వాహనాలని నిలుపుదల చేయిస్తారు. వారి వాహనాలు ఇంకో గంటకి వస్తాయనగా, ఈ క్షణం నుంచి ట్రాఫిక్‌ని నియంత్రిస్తారు. ఇక విదేశీ ప్రముఖులొస్తే జరిగే హడావుడికి హద్దే ఉండదు. ఆ ఏర్పాట్లన్నీ చూసిన ఆ విదేశీ ప్రముఖులు వీళ్ల చేసిన రాచమర్యాదలకి పొంగిపోయి ఆనందంతో 'ఆహా, హైదరాబాద్ ఈజ్ వెరీగుడ్!' అని పత్రికా ప్రకటనలిచ్చేసి చెక్కాపోతారు. ఇక రాజకీయనాయకులు మాత్రం ఎన్ని కలలో కంటూ, ఎన్నికలలో గెలవడం దగ్గిర్నించి, పదవులు కాపాడుకోవడం, పరస్పరం బురద జల్లుకోవడం, అందినంత రాబట్టుకోవడం వరకూ ఆ గొడవలతోనే పాపం హడావుడిగా ఉంటారు. తెల్లవారితే విదేశాలకు పరిగెట్టే ఈ నాయకులు అక్కడ ట్రాఫిక్ విధానాల్ని చూసైనా సిగ్గు తెచ్చుకుని, ఆ పద్ధతులని ఇక్కడ కూడా అమలు చేస్తే ఎంత బాగుండును!

ఏది ఏమైనా ఈ పసిపిల్లల్ని పోగొట్టుకున్న తల్లుల గర్భశోకం తీరేనా?

ఓ తల్లులారా! మీ పిల్లలకి మీరు ఏం కావాలంటే అది కొనిచ్చి, ఎంతో అల్లారుముద్దుగా పెంచుకుంటూ ఉంటారు. హంసతూలికాతల్పాలపైన పరుండబెట్టుకుంటూ ఉంటారు. కానీ బయట వాతావరణం అంత సున్నితంగా లేదు. కలకాలం హాయిగా జీవించేసే ఈ కాకుల రాజ్యంలో హంసలకి చోటు లేదు. కనికరం తెలియని, ఈ కఠిన పాషాణ కర్కశ మానవక్రూరమృగాల అరణ్యంలో ఆ చిన్నారులు పెద్దయి మంచి డాక్టర్లుగాను, ఇంజనీర్లుగాను, మరో ఉన్నతోద్యోగులుగాను ఎదిగే వరకూ కూడా ఈ మృగాలు బతకనివ్వరు. 'ఎవరికి పుట్టావురా, ఎక్కి ఎక్కి ఏడిచేవు?' అన్నట్లు ప్రజల బాధలు మన పాలకులకి పట్టవు. కాసేపు ట్రాఫిక్ కఠినతరం చేయాలనే హడావిడిగా స్టేట్‌మెంట్లిచ్చేస్తారు. కానీ ఆచరణలో రావు. మళ్లీ కథ మామూలే! పోయిన వాళ్లు ఎలాగూ తిరిగి రారు. ఈ అవినీతిప్రభుత్వాల మధ్య నిండు నూరేళ్లూ బ్రతికే అర్హత లేదు. మీ బాధ ఎవరూ తీర్చలేరు. మిమ్మల్ని ఓదార్చి అర్థం చేసుకునే వాళ్లూ ఉండరు. బంధువులు కానీ, చుట్టుపక్కల వాళ్లు కానీ ఎవరూ పట్టించుకోరు. నవ్వితే ఏడుస్తారు. ఏడుస్తే మరింత ఏడిపిస్తారు. 'ఎవరికెవరు ఈ లోకంలో...?' అని మీ మనసుకి ఊరటనిచ్చే ఒక వేదాంతం టాబ్లెట్టేసుకుని, ఆ మనసుని ఓదార్చి, బుజ్జగించి జోకొట్టండి.'

తన అన్నయ్య ఆవేశాన్ని, బాధని గమనిస్తున్న శ్రావ్యకు కూడా దుఃఖం ఆగలేదు. ఇంతలో ప్రసాదే బాధగా వెళ్లి టీవీ కట్టేశాడు.

ఆ మర్నాడు పేపర్లో నాయకులంతా ఆ పాప మరణానికి తమ తీవ్ర దిగ్భ్రాంతిని ప్రకటిస్తూ, ఇక నించి ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలయ్యే చూస్తామని రొటీన్‌గా హామీలు గుప్పించారు.!

*


చిరునామా

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి.

బి-44, డికె ఎన్‌క్లేవ్, మియాపూర్,

హైదరాబాద్-49

ఫోన్: 23042400




## కమల్ సినిమాలో శ్రియ

శ్రియను మరో బంపర్ ఆఫర్ వెతుక్కుంటూ వచ్చింది. కమల్ కొత్త సినిమా మర్మయోగిలో ఒక పాత్రకి శ్రియ పేరు ఖరారైనట్లు తెలిసింది. ఇంతకు ముందే ఈ సినిమాలో ఒక పాత్రకు త్రిష పేరు ఖాయం కాగా మరో పాత్రకి శ్రియ ఎంపికైంది. ఈ విషయాన్ని కమల్ తెలియచేయగా దీనిపై శ్రియ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మౌనం అర్ధాంగీకారం అంటారు కదా...ఆ లెక్కన ఈ ప్రతిపాదనను శ్రియ అంగీకరించినట్లే. ....!